విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 20, జూలై 2025

ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేద్దాం

కలెక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర-నార్పల : ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ పిలుపు నిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో శనివారం బొందలవాడ గ్రామంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కూడా రోజు ఇంటి దగ్గర నుంచి చెత్త సేకరణతో పాటు దానిని ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్‌కు తీసుకువచ్చి దాని ప్రాసెసింగ్‌పై దృష్టి పెడుతున్నామన్నారు. గ్రామం, ఇళ్లు, బడి, వీధులు బాగుండా లని, అప్పుడు గ్రామం, జిల్లా, దేశం బాగుంటుందన్నారు. జిల్లాలో ఒక మంచి చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రం గ్రామంలో ఉండడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కింద కలెక్టరేట్‌లో ప్లాస్టిక్ బాటిల్ వాడడం లేదని, ఎక్కడ ప్లాస్టిక్ బాటిల్స్ వాడరాదని, ప్రత్యామ్నా యాలు వాడాలన్నారు. ఇంటిపైన రూఫ్ టాఫ్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌లు ఏర్పాటు చేసి గ్రామంలో బీటీ రోడ్లను, ఓపెన్ జిమ్, డ్రైన్స్ ను మంజూరు చేస్తామన్నారు. అనంతరం గ్రామంలో ఉపాధి హామీ కింద నిర్మించిన రైతు రామాంజనేయులకు చెందిన గోకులం షెడ్డును ప్రారంభించారు. డీపీఓ నాగరాజునాయుడు, జడ్పీ సిఈఓ శివశంకర్, పిడి సలీం భాష, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ రామ సుబ్బారెడ్డి, సర్పంచ్ ఆలం శిరీష, ఉప సర్పంచ్ ఆలం వెంకట నరసా నాయుడు, తహసీల్దార్ అరుణకుమారి, ఎంపీడీవో మమతాదేవి, ఏపీవో ఎర్రమ్మ, పంచాయతీ సెక్రెటరీ, వార్డు మెంబర్లు, పాల్గొన్నారు.

వరల్డ్ రికార్డ్ సాధిస్తాం..

విశాలాంధ్ర-అనంతపురం: ప్లాస్టిక్ రహిత బ్యాగులు తయారీలో త్వరలో వరల్డ్ సాధిస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. శనివారం నగరంలోని పాతవూరులో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మున్సిపల్, మెప్మా సిబ్బంది స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, టిడిపి నాయకులు సే నో టు ప్లాస్టిక్ బ్యాగ్ అనే నినాదంతో ఓల్డ్ టౌన్‌లోని గాంధీ విగ్రహం వరకు ఈ ప్రదర్శన సాగింది. అక్కడ ప్లాస్టిక్ రహిత నగరం కోసం తాము పని చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం నగరపాలక సంస్థ వద్ద మెప్మాతో పాటు డిస్కవరీ అనంతపురం అనిల్ ఆధ్వర్యంలో తయారు చేసిన ప్లాస్టిక్ రహిత బ్యాగుల కేంద్రాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. ఇక్కడ ప్లాస్టిక్ కవర్లు, స్పూన్లు, ఇతర కప్పుల స్థానంలో ఏ వస్తువులు వినియోగించ వచ్చో అన్నదానిపై అవగాహన కూడా కల్పించారు. డిస్కవరీ అనంతపురం అనిల్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నగరంలో ఇప్పటికే 95% ప్లాస్టిక్ కవర్లను నిషేధించామని ఇంకా దీనికోసం బలంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చడమే తమ లక్ష్యం అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో మహిళలు పాత చీరాలతో బ్యాగులు తయారు చేస్తున్నారన్నారు. మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, అడిషనల్ కమీషనర్ పావని, మెప్మా పిడి విశ్వజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకంతో అనర్థాలు

విశాలాంధ్ర- శింగనమల: సచివాలయ సిబ్బంది మెడికల్ సిబ్బంది హై స్కూల్ విద్యార్థులతో కలిసి మండల కేంద్రంలో బస్టాండ్ సర్కిల్లో ర్యాలీగా వచ్చి మానవహారంగా నిలబడి స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి తిప్పేస్వామి, వీఆర్వో తాతయ్య ఎంఎల్ హెచ్‌పి, దివ్యభారతి, పీహెచ్ఎన్ గ్రేసిలతలు మాట్లాడుతూ మన దిన చర్యలో భాగంగా ప్లాస్టిక్ ని పూర్తిగా నిషేధించాలని, ప్లాస్టిక్ వాడకం వల్ల వాతావరణం కలుషితమై ప్రకృతికి, జీవాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు.

బీసీ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

- పాఠశాల సమీపంలోనే వసతి గృహాలు నిర్మించాలి
- జిల్లా బీసీ హాస్టల్స్ వెల్ఫేర్ డి.డికి ఏఐఎస్ఎఫ్ వినతి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: జిల్లా వ్యాప్తంగా బిసి విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై శనివారం ఏఐఎస్ఎఫ్ నాయకులు అనంతపురం జిల్లా బీసీ హాస్టల్స్ వెల్ఫేర్ డి.డి కుష్బూ కొఠారికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల సమీపంలోనే బిసి వసతిగృహాలు నిర్మించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న బిసి విద్యార్థులకు ట్రంకు పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు, దుప్పట్లు, దోమతెరలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతరాయుడు జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బీసీ హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని గతంలో ఆందోళన రూపంలో ప్రభుత్వ దృష్టికి తీసికొచ్చామని గుర్తు చేశారు. అదేవిధంగా అనంతపురం నగరంలోని అరవింద్ నగర్ లో శ్రీనగర్ కాలనీలో ఉన్న బీసీ బాలురు ఇంటర్మీడియట్ డిగ్రీ హాస్టల్ విద్యార్థులకు వసతి గృహాల నుండి కళాశాలకు చాలా దూరం ఉన్నందువలన విద్యార్థులు కళాశాల చేరుకోలేక మొదటి తరగతి మిస్ అవుతున్నారు. కావున ప్రభుత్వ వసతి గృహాలు దగ్గర్లో ఏర్పాటు చేయాలన్నారు. బీసీ హాస్టల్ విద్యార్థులకు కళాశాలలో వసతి గృహాలు స్థానికంగా ఉండేలా నిర్మించాలని డి.డి.ని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ నగర ఉపాధ్యక్షులు సమీర్ నగర నాయకులు సాయి తరుణ్ హాస్టల్ విద్యార్థులు మహేష్, ప్రసాద్, అరవింద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి దేహశుద్ధి

విశాలాంధ్ర-ఉరవకొండ: వజ్రకరూరు మండలం చిన్న హోతూరు ప్రభుత్వ హైస్కూల్లో 9,10 తరగతి చదువుతున్న విద్యార్థినిల పట్ల తరచూ అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారన్న ఆరోపణలతో గణితం బోధిస్తున్న ఉపాధ్యాయుడిని బాలికల కుటుంబ సభ్యులు, బంధువులు శనివారం దేహశుద్ధి చేశారు. ఈ విషయం తెలుసుకున్న వజ్రకరూరు ఎస్సై నాగ స్వామి హుటాహుటిన హైస్కూల్ వద్దకు చేరుకుని విచారణ చేపట్టారు. ఉపాధ్యాయునికి కౌన్సిలింగ్ ఇచ్చారు. కాగా విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించా లని విద్యార్థిని కుటుంబీకులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

పురాతన కట్టడాలపై అవగాహన

విశాలాంధ్ర-గుత్తి : పట్టణంలోని ప్రాచీన గుత్తి దుర్గం ప్రాంగణంలో శనివారం ఉదయం 10 గంటలకు గుత్తి కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో గేట్స్ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ విద్యార్థులు, అధ్యాపకులు గుత్తి కోటకు ట్రెక్కింగ్ చేశారు. అనంతరం కోట సంరక్షణ సమితి సభ్యుల బృందం పురాతన కట్టడాలను ఎలా సంరక్షణ చేయాలి, అందరూ బాధ్యత తీసుకొనే చర్యలు చేపట్టాలని సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు విజయభాస్కర్ చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా గుత్తి కోట గైడ్ రమేష్ గుత్తి కోట చరిత్ర, ప్రాశస్త్యాన్ని వివరించారు. గుత్తి కోట సంరక్షణ గౌరవ సలహాదారులు సూర్యనారాయణ రెడ్డి, గుత్తి కోట బాబా సాహెబ్, సంరక్షణ యువజన సమితి కన్వీనర్ హెచ్.ఎం. జిలాన్, పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కార్మికులకు మద్దతు

విశాలాంధ్ర-గుత్తి: మున్సిపాలిటీ కాంట్రాక్టు కార్మికులు రిలే దీక్షకు మద్దతుగా ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంజన ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కార్యా లయం ఎదుట ఇంజనీరింగ్ కార్మికుల నిరసనలో భాగంగా జిల్లా ఏపి ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు పలికారు. అంజన్ ప్రసాద్ మాట్లాడుతూ జీవో నెంబర్ 36ను వెంటనే అమలు చేయాలి సమాన పనికి సమాన వేతనం, సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజక వర్గం ఇంచార్జ్ అడవి రాముడు కరీడికొండ శివ ఏపీ గౌరవ అధ్యక్షులు మాతంగి ఎల్లప్ప పాల్గొన్నారు.

గుంతకల్లు, ఉరవకొండలో కార్డెన్ సర్చ్..

విశాలాంధ్ర-గుంతకల్లు : గుంతకల్ పట్టణంలో శిఖరారి కాలనీలో శనివారం పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం వన్ టౌన్ సిఐ మనోహర్ మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాలతో అనుమానితులు ఇళ్లల్లో తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. రికార్డులు లేని ఆరు బైక్లు స్వాధీనం చేసుకున్నారు. కర్ణాటక మద్యం గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలను నివారించేందుకు ..జ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోపిడి గ్రామంలో శనివారం ఉరవకొండ సీఐ మహానంది ఎస్సై జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. నేరాలు నివారించటం, శాంతి భద్రతల పరిరక్షణను మెరుగుపర్చడమే లక్ష్యంగా ఈ దాడులు చేపట్టారు. రౌడీ షీటర్లు, అనుమానితుల ఇళ్లలో సోదాలు చేశారు అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సైబర్ నేరాలపై కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కూటమి లక్ష్యం

విశాలాంధ్ర-గుంతకల్లు: కూటమి ప్రభుత్వం తొలి అడుగులో భాగంగా వైటి చెరువులో రూ.2 కోట్లతో ఊరికి తారు రోడ్డు, రూ.22 లక్షలతో గ్రామ డ్రైనేజీ సిసి రోడ్లు, సగంలో ఆగిపోయిన స్కూల్ పనులు పిల్లల కోరిక మేరకు చిల్డ్రన్స్ డే రోజు నాటికి పూర్తి చేస్తాననీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి కార్యక్రమంలో భాగంగా గుంతకల్ మండలం వై.టీ చెరువు గ్రామంలో ఆయన మాట్లాడుతూ నేను ఒక ఎమ్మెల్యే గా రాలేదు మీ ఊరి మీ కుటుంబ సభ్యుడిగా వచ్చానునీ అన్నారు. నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వృద్ధులకు రూ.4 వేల పింఛన్, వికలాంగు లకు రూ.6 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు, డయాలసిస్ పేషెంట్లకు రూ.10 వేలు ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నారని తెలిపారు.

వర్షాలు లేక రైతన్న కుదేలు..

తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి...

ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్

విశాలాంధ్ర-శింగనమల : వాతావరణ పరిస్థితుల ప్రభావంతో వరుణుడు కరుణించక సకాలంలో వర్షాలు కురవక.. సాగు విస్తీర్ణం పూర్తిగా తగ్గిపోయిందని, రైతులనుప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తక్షణమే రైతులను ఆదుకోవాలని, రైతుల దగ్గర నగదు లేక ప్రైవేటు వడ్డీ వ్యాపారుల నుండి అప్పు చేసి విత్తనాలు సిద్ధం చేసి వర్షముకోసం మేఘాలవైపు వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారని, తక్షణమే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు తక్షణమే 20 వేల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. భూమిలేని నిరుపేదలకు రెండు హెక్టార్లు భూమి పంచాలని, రీసర్వే తప్పిదాల వలన తల్లికి వందనం చాలామంది పిల్లల తల్లిదండ్రులకు అందలేదని వాటిని సవరించాలన్నారు.

మేధావుల విజ్ఞానం భావితరాలకు బాసట

జేఎన్‌టీయూ వీసీ సుదర్శన్ రావు

విశాలాంధ్ర-జేఎన్టియుఏ: మేధావుల విజ్ఞానం భావితరా లకు బాసటగా నిలుస్తుందని జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య హెచ్. సుదర్శన్ రావు పేర్కొన్నారు. శనివారం జె.ఎన్.టి.యూ ఏ అనంతపురము ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో పూర్వ విద్యార్థుల సమ్మేళన ఘనంగా నిర్వహించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ .. అంతర్జాతీయ స్థాయిలో అనంత జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సేవలను అందిస్తూ.. విశ్వవిద్యాలయ కీర్తిని ఇనుమడింప చేశారన్నారు. ఓ ఎస్ డి వీసి ఆచార్య ఎన్. దేవన్న మాట్లాడుతూ .. ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉన్నత పదవుల లో పనిచేసి ఉద్యోగ విరమణ చేసి, స్వశక్తితో తమ సత్తా చాటారు. అల్యూమిని అసోసియేషన్ కళాశాలకు బలమని, యూనివర్శిటి అభివృద్ధిలో అల్యూమిని సభ్యుల సలహాలు, సూచనలు ఎప్పుడు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.వసుంధర, పి.సుజాత, సి. శోభా బిందు, జి.ప్రశాంతి, ఎ.పి.శివకుమార్, ఎం.విజయ కుమార్, ఎ.ఆనందరావు, కే.బి. చంద్ర శేఖర్, భువన విజయ, వి. సుమలత, ఇ.కేశవ రెడ్డి, కే.మాదవి, పాల్గొన్నారు.

విశాలాంధ్ర వార్తకు స్పందన

వసతి గృహంలో తాగునీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-శింగనమల : మండల కేంద్రంలోని కేజీబీవీ టైప్ 4 బాలికల వసతి గృహంలో బాలికలకు తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, విశాలాంధ్ర జాతీయ దినపత్రిక గురువారం తాగునీరు కరువాయే అను వార్త ప్రచురితమైనందున అధికారులు స్పందించి, మోటర్ రిపేర్ రావడంతో బాలికలకు నీటి సమస్య ఏర్పడిందని వెంటనే నీటి ట్యాంకర్ ఏర్పాటు చేయడంతో పాటు బోరు,మోటర్ మరమ్మతులు కూడా చేపడుతున్నట్లు సిబ్బంది తెలిపారు. బాలికలు మరియు సిబ్బంది అధికారులకు కృతజతలు తెలిపారు.

సజావుగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి హాజరయ్యారు. హనుమంత రెడ్డి మాట్లాడుతూ మండలంలో 16 పంచాయతీలకు స్మశానవాటికులకు డెవలప్మెంట్ నిధులు మంజూర య్యాయని, అధికారులు పంచాయతీలలో స్మశాన వాటిక దారి ఇతర కార్యక్రమాల పనులకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పవిత్ర జడ్పిటిసి హసీనాబాను. తహసీల్దార్ శ్రీనివాసులు ఎంపీడీవో దాసా నాయక్. ఈఓపిఆర్‌డి యోగానంద పరిపాలనాధికారి బలరాం రావు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం

విశాలాంధ్ర-కణేకల్లు: కూటమి ప్రభుత్వం చెప్పిన హామీలన్నీ నెరవేరుస్తూన్నారని ప్రజలందరూ తప్పకుండా మళ్లీ చంద్రబాబునే సీఎంను చేయాలని టిడిపి కార్యకర్త ప్రభాకర్ రెడ్డి కోరారు, శనివారం మండల పరిధిలోని పుల్లంపల్లి గ్రామంలోని టిడిపి కార్యకర్త ప్రభాకర్ రెడ్డి గ్రామాలలో సుపరిపాలన తొలి అడుగు నిర్వహించారు. టిడిపి నాయకులు ప్రజలను కలసి వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక అవ్వా తాతలకు పెన్షన్ 4000వేలు , మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నారని తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది చదివే పిల్లలు ఉంటే అంతమందికి వారి తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేసారని చంద్రబాబును ఆశీర్వదించాలని కోరారు.

పోస్ట్ కార్డు ఉద్యమం ఉధృతం

విశాలాంధ్ర-కూడేరు: ఆర్డిటిని పరిరక్షించాలని కోరుతూ ఆర్డిటి పరిరక్షణ జేఏసీ సమితి సభ్యుల ఆధ్వర్యంలో శనివారం కూడేరు వాణి స్కూల్, శ్రీ సంగమేశ్వర స్కూల్, కరుట్లపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థుల చేత 273 పోస్ట్ కార్డులు రాయించారు. జిల్లా మొత్తం ఒక లక్ష పోస్ట్ కార్డులను రాయాలనే తలంపుతో అడ్వకేట్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి మండలం నుంచి 1600 పోస్ట్ కార్డులను రాయించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఎఫ్‌సిఆర్ఏ పునరు ద్ధించాలని కోరారు. కార్యక్రమంలో కరట్లపల్లి అక్కమ్మ,పద్మ, లలిత ఎస్వి ఎఫ్, సిబ్బంది కళ్యాణి, సి బిటి రమణ, ముత్యాలు పాల్గొన్నారు

రోడ్లు, డ్రైయినేజీ తాగునీరు అందిస్తాం..

ఎమ్మెల్యే అమిలినేని

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : కళ్యాణదుర్గం మున్సిపాలిటీ ఎస్సీ కాలనీలో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 2.30 కోట్లతో సీసీ రోడ్లు డ్రైనేజిలు వేయిస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో ఎమ్మెల్యే పర్యటించారు. 22, 23 వార్డుల్లో తాగునీటి కోసంతాగు నూతనంగా బోరు వేసి, మోటారు బిగించి కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజిలు, కనీసం తాగునీరు కూడా అందించకుండా పాలన సాగించారని, ప్రస్తుతం ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా ఎస్సీ కాలనీలో డ్రైనేజిలు, సీసీ రోడ్లు వేయించేందుకు రూ.2.30 కోట్లు మంజూరయ్యా యని, త్వరలోనే పనులు ప్రారంభించి కాలనీలో ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో పేరాలసిస్ వ్యాధితో బాధపడుతున్న భవాని అనే మహిళకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు.. నర్సింగ్ చదువుకోవాలని ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నాయని కొందరు విద్యార్థులు చెప్పగా నర్సింగ్ కళాశాలలో మాట్లాడి వారికి చదువుకు ఇబ్బంది కలగ కుండా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి మాజీ మున్సిపల్ చైర్మన్ వారికి రమేష్, మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు శర్మాస్, మాజీ అధ్యక్షులు మురళి పాల్గొన్నారు.

నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలి

ప్రభుత్వ విప్ కాలవ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: రైతులు పండించే పంటలకు నీటిని వృథా చేయకుండా సకలంలో పంటలు సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం బొమ్మన హాళ్ సరిహద్దులోని 105వ కిలోమీటర్ వద్ద తుంగభద్ర ఎగువ కాలువలో వస్తున్న జలాలకు జలహారతి ఇచ్చారు. తంగ్రభద్ర జలాలు ఆంధ్రకు శుక్రవారం వదిలిన నేపథ్యంలో కాలవ శ్రీనివాసులు తుంగభద్ర డ్యాం ఎస్ నారాయణ నాయక్, తుంగభద్ర ప్రాజెక్ట్ కమిటి వైస్ చైర్మన్ కేశవ రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ హనుమంతరెడ్డి, హెచ్చెల్సీ డీఈఈ దివాకర్రెడ్డిలు జలహారతి పూజలు నిర్వహించారు. వాయనం సమర్పించారు. అనంతరం కాలవ శ్రీనివాసులు విలేకరులతో మాట్లాడుతూ జిల్లా జీవనాడీ తుంగభద్ర ఎగువ కాలువకు ఎప్పుడూ లేని విధంగా జూలై 20వ తేదీలోపే నీటిని తీసుకొని జలహారతి ఇచ్చామని, రైతులు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడకని అధిక దిగుబడులు సాధిస్తే ప్రజాప్రతినిధులు కూడా మంచి పేరు ఉంటుందన్నారు. తుంగభద్ర డ్యాంలో 6 దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన గేట్లును ఈ ఏడాదిలో కోత' బివి అమర్చబోతున్నారని తెలిపారు.

ప్లాస్టిక్ రహిత.. సమాజాన్ని నిర్మిద్దాం..

విశాలాంధ్ర-జేఎన్‌టీయూఏ : ప్లాస్టిక్ రహిత.. సమాజ నిర్మాణానికి పాటుపడదాం అని అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపల్ సిజి చంద్ర రెడ్డి పేర్కొన్నారు. శనివారం కళాశాలలో స్వచ్ఛ్ ఆంధ్ర. స్వర్ణాంధ్ర మూడవ శనివారం ప్లాస్టిక్ ఫ్రీ క్యాంపస్ డ్రైవ్, పరిసరాలు పరిశుభ్రత, చెట్లు నాటడం వంటి కార్యక్రమా లను చేపట్టారు. అనంతరం విద్యార్థులు పరిసర ప్రాంతాల్లోనూ పరిశుభ్రత చేపట్టి.. మొక్కలను నాటారు. ప్రకృతి సంరక్షణకు ప్రతి విద్యార్థి తోడుగా నిలుస్తూ.. సమాజ అభ్యున్నతకు తోడ్పాటును అందించాలని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

శ్రీధరగట్ట చెరువు తూము ఏర్పాటుకు చర్యలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మండలంలోని శ్రీధరఘట్ట చెరువుకు తుంగభద్ర ఎగువ కాలువ నుండి తూమును ఏర్పాటు చేసి నీటి ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడును రైతులు కోరారు. గత ఏడాది నవంబర్‌లో నేమకల్లు గ్రామానికి చంద్రబాబునాయుడు వచ్చిన సందర్భం గా తూము ఏర్పాటుకు హామీ ఇచ్చారు. దీంతో ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు అదేశాల మేరకు మైనర్ ఇరిగేషన్ డీఈఈ బలరాం, హెచ్చెల్సీ డీఈఈ దివాకర్రెడ్డి, తుంగభద్ర ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ కేశవరెడ్డి పరిశీలించారు. 136-862 కిలో మీటర్ వద్ద తూమును ఏర్పాటు చేసి చెరువుకు నీరు అందించేందకు చర్యలు తీసుకోంటున్నాట్లు తెలిపారు. ప్రధాన కాలువ పక్కన కొందరు భూములు సాగు చేయడంతో సర్వే చేయించాలని హెచ్చెల్సీ భూమి ఎక్కడ వరకు ఉందో చూసి తూము నిర్మించి, కాలువ్రే తీసుకోనేందుకు అనుకులంగా ఉంటుందన్నారు. ముఖ్యమం త్రి చంద్రబాబునాయుడు హామీ మేరకు తూము ఏర్పాట కోసం పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. చెరువుకు ఎక్కడ నుండి నీళ్లు ఇస్తే బాగుంటందని ఎగువ కాలువను పరిశీలిస్తున్నామని నివేదిక ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గంలో 25 మందికి మంజూరైన రూ.11.58 లక్షల సిఎం సహాయనిధి చెక్కులను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు శనివారం తన స్వగృహంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅనారోగ్యంతో బాధపడుతూ, వైద్యానికి ఆర్థిక స్తోమత లేని బాధితులు సాయం కోసం అర్థించగా, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సిఫార్సులతో ముఖ్యమంత్రి సహాయనిధి సాయం మంజూర అయిందన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: సీఐ యువరాజు ఆధ్వర్యంలో పోలీసులు పక్కా సమాచారంతో ఐదుకల్లు రోడ్డు సమీపంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై దాడులు చేపట్టి రూ.60,400 నగదు, 11 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. నలుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేశారు. అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపుతామని చెప్పారు.

22న వైసీపీ సమావేశం

విశాలాంధ్ర-పామిడి: పామిడి మండల వ్యాప్తంగా ఉన్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఈనెల 22 మంగళవారం ఉదయం 9.30కు ఎద్దులపల్లి రోడ్డులోని రహమత్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న వైసీపీ మండల విస్తృత సమావేశానికి హాజరు కావాలని శనివారం పార్టీ నాయకులు ప్రకటనలో పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో "రీ కాలింగ్ చంద్రబాబు మేనిపెస్టోపై చర్చిస్తామని, ముఖ్య అతిథిగా అనంతపురం వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, అనంతపురం పార్లమెంట్ పరశీలకులు నరేష్ కుమార్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షు రాలు యువ నాయకురాలు నైరుతి రెడ్డి, వైసిపి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి, పామిడి పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వరరెడ్డి హాజరవుతారని, ఎంపీపీ, జడ్పీటీసి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు,మండల కన్వీనర్లు రావాలని కోరారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని వీరన్నపల్లి గ్రామంలో డాక్టర్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో శనివారం104 వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. వర్షాకాలం వచ్చే సీజనల్ వ్యాధులపై గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇళ్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరంలో గ్రామస్తులకు 45 మందికి బీపీ, షుగరుతో పాటు పలు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాంప్రసాద్, ఎంపిహెచ్ఎస్ శరత్, ఎంపిహెచ్ఐఎఫ్ లక్ష్మి ఎంఎల్ హెచ్పి వరలక్ష్మి డీఈఓ అనిల్ కుమార్ ఆశ కార్యకర్త జ్యోతి పాల్గొన్నారు.

యాదవ సంఘం కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-గుత్తి: మండలం శ్రీకృష్ణ మందిరం వద్ద జరిగిన సమావేశంలో గుత్తి నూతన మండల యాదవ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా టి.శ్రీనివాసులు యాదవ్ (108 శీన), కార్యదర్శిగా ఎస్.సూర్య నారాయణ యాదవ్, ట్రెజరర్‌గా ఎస్.ఓబయ్య యాదవ్, ఉప కోశాధికారిగా సూరే ఓబుల రాజు యాదవ్ ఉపాధ్యక్షులుగా ఆరుగురిని, జాయింట్ సెక్రెటర్లుగా ఇద్దరిని, డిప్యూటీ ట్రెజరర్లు గా ఇద్దరిని కమిటీ సభ్యులను ఎంపికయ్యారు.

ప్లాస్టిక్‌ను విడనాడండి ..

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: ప్రజల ఆరోగ్యాన్ని కాటేస్తున్న ప్లాస్టిక్ ను రూపుమాపాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి సూచించారు. డి.హీరేహల్ గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్లాస్టిక్ వినియోగం ద్వారా సమాజానికి అధిక శాతం కీడు కలుగుతోందని ఆందోళన వ్యక్తపరిచారు. ఒక్కసారి ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువుల వినియోగం పర్యావర ణానికి నష్టదాయకమన్నారు. వాడిపడేసిన వస్తువులు భూమిలో చాలా యేళ్ళ పాటు కరగకుండా నెలను విషతుల్యంగా మార్చుతున్నాయన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా కాగితంతో తయారైన బ్యాగ్ లు ఇతరత్ర వస్తువులు వినియోగించాలని సూచించారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 20, జూలై 2025

రాయలసీమ అపర భగీరధుడు సీఎం చంద్రబాబు

మంత్రి సవిత..

విశాలాంధ్ర-నల్లమాడ : రాష్ట్రానికి సంపద సృష్టికర్త ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని రాష్ట్ర బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మల్ల, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు హాజరైయ్యారు. ఇంటింటికి తిరిగి సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశంతో రూ.3857 కోట్లతో హంద్రీ నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలను ఈ ప్రాంతానికి తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అపర భగీరథ ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో గత ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి పనులు సాగునీరు త్రాగునీరు అందించకుండా కేవలం వైసిపి పార్టీ రంగులు వేసుకునేందుకే పరిమితం అయ్యారన్నారు. రైతుల సంక్షేమం కోసం వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ సరఫరా అందించే విధంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మోటార్లకు మీటర్లు జగన్ ప్రభుత్వం తీసుకొస్తే దాన్ని రద్దు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వ్యవసాయంలో డ్రోన్లు వంటి ఆధునిక టెక్నాలజీని తీసుకొచ్చి ఏఐ టెక్నాలజీ వినియోగం ద్వారా వ్యవసాయ ఖర్చులను తగ్గించుకునే విధంగా రైతులకు ఆదాయం చేకూర్చే విధానాలను ఈ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తు చేశారు.

ప్రజా క్షేమం కోసం పనిచేయండి

విశాలాంధ్ర-పెనుకొండ : సోమందేపల్లి సింగల్ విండో అధ్యక్షులుగా మాగేచెరువు గ్రామానికి చెందిన పూల వెంకటేశ్వర్లు, ఇస్లాపురం సొసైటీ అధ్యక్షుడుగా చంద్రగిరి పోతిరెడ్డి నియమితులయ్యారు. వానవోలు సింగల్ విండో అధ్యక్షులుగా వెంకటరమణ, బూదిలి సింగిల్ విండో అధ్యక్షుడిగా శంకర్ రెడ్డి నియమితులయ్యారు. అదేవిధంగా గోరంట్ల మండల మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా సోమందేపల్లి మండలం చెందిన శైలజ వెంకటేష్ నియమితులయ్యారు. ప్రజల అభివృద్ధికి బాధ్యతగా పనిచేయాలని మంత్రి సవితమ్మ సూచించారు.

సిపిఐ మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-లేపాక్షి: స్వాతంత్ర ఉద్యమంలో నిరంతరం పోరాటం చేసి పేదల పక్షాన నిలబడి ప్రాణాలను లెక్కచేయకుండా బానిసత్వ నిర్మూలన దున్నేవాడికే భూములు ఇవ్వాలని పెత్తందారి భూస్వాముల దౌర్జన్యాలపై 100 ఏళ్ల పోరాటాలు సాగించిన సీపీఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని లేపాక్షి సిపిఐ కార్యదర్శి గౌతం కుమార్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం కంచి సముద్రం పరిధిలోని ఐదు కల్లా సదాశివ నగర్‌లో నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన పార్టీ సభలకు పెద్ద ఎత్తున ఇంటికో బండి కాలనీ లారీ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని కార్మికులు కర్షకులు బయలుదేరి విజయవంతం చేయాలన్నారు. ఈనెల 31 ఆగస్టు 1న జిల్లాలోని ధర్మవరంలో ఈ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శివప్ప నారాయణరెడ్డి నరసింహారెడ్డి సహాయ కార్యదర్శిలు నాగరాజు వెంకటేశులు ఏఐటీయూసీ కార్యదర్శి గోవిందు జగదీష్ మధు పాల్గొన్నారు.

సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో మంత్రికి వినతి

విశాలాంధ్ర-నల్లమాడ : స్థానిక సిపిఐ కాలనీలో గత 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేదలకు ఇంటి పట్టాలతో పాటు పక్క గృహాల మంజూరు చేయాలని శనివారం మండల కేంద్రంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి వచ్చిన రాష్ట మంత్రి సవితమ్మ, పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పుట్టపర్తి ఇన్చార్జ్ పల్లె రఘునాథరెడ్డికి సిపిఐ మండల కార్యదర్శి వలపి వెంకటరమణ, నాగేంద్ర, గంగాధర్ వినతిపత్రం అందజేశారు. ఏళ్ల తరబడి మండలంలో బాడుగ ఇంటిలో నివాసం ఉంటున్నామని ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా మా తలరాత మారలేదని ఆవేదన వ్యక్త పరిచారు. పేదలకు ఇంటి స్థలాలతో పాటు పక్కా గృహాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చంద్ర, రాజు, ఆంజనేయులు, ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దండి : కలెక్టర్

విశాలాంధ్ర-ధర్మవరం: జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ టి.ఎస్.చేతన్ పేర్కొన్నారు. శనివారంధర్మవరంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన"పై నిర్వహించిన భారీ ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవాళి మనుగడకు ప్లాస్టిక్ ను నిర్మూలించడం ఎంతో ముఖ్యం అన్నారు. ప్రధానంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడడం ఆపి, ప్రతి ఒక్కరూ షాపింగ్ కు వెళ్ళినప్పుడు ప్లాస్టిక్ కవర్ల బదులు జ్యూట్ బ్యాగ్‌లను వాడాలన్నారు. తోపుడు బండ్ల వ్యాపారులు మొదలు పెద్ద పెద్ద షాపులు, సూపర్ మార్కెట్లు వ్యాపారులు ప్లాస్టిక్‌కు బదులు జూట్ బ్యాగులు, క్లాత్ బ్యాగులను వినియోగదారులకు ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన-జూట్ బ్యాగులు, స్టీల్ వాటర్ బాటిల్స్ వినియోగంపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించా లన్నారు. అంతకు ముందు భారీ ర్యాలీ చేపట్టి ప్లాస్టిక్ నిర్మూలన ప్రత్యామ్నాయాల వినియోగం" పై అవగాహన కల్పించే దిశగా ప్రయత్నిస్తాననని విద్యార్థులు, ప్రజలతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం స్వచ్ఛతకై అమూల్యమైన సేవలను అందిస్తున్న స్వచ్ఛతా కార్మికులు పుల్లన్న, కాటమయ్యలను కలెక్టర్ సన్మానించారు. తదుపరి ధర్మవరం రైల్వే స్టేషన్, గాంధీనగర్ వద్ద మున్సిపల్, బట్టర్ ఫ్లై పార్కుల్లో లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఇచ్చే విధంగా తీర్చిదిద్దాలని అధికారులకు ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఏవో కతి జిన్ కుఫ్రా, ఎమ్మార్వో సురేష్ కుమార్, వివిధ పాఠశాలల, కళాశాలల హెడ్మాస్టర్లు, ప్రిన్సిపాల్‌లు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిర్మూలనతోనే మనుగడ

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండలాన్ని ప్లాస్టిక్ రహిత మండలంగా తీర్చిదిద్దాలని జిల్లా పంచాయతీ అధికారిని సమత పిలుపునిచ్చారు. శనివారం గోరంట్ల లో ఎంపీడీఓ నరేంద్ర కుమార్, తహసీల్దార్ మారుతిల ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన" పై నిర్వహించిన కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా డీపీఓ సమత విద్యాధికారులు జాన్ రెడ్డప్ప, గోపాల్, సర్పంచ్ సరోజా నాగేనాయక్, మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, గిరిధర్ గౌడ్, డైరెక్టర్ నబీరసూల్, మాజీ జడ్పీటీసీ చందమూరి గోపాల్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులతో కలసి ప్లాస్టిక్ వద్దు పేపర్ బ్యాగు ముద్దు అంటూ నినాదలుచేస్తూ భారీ ర్యాలీని నిర్వహించారు. బస్టాండ్ సర్కిల్‌లో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన ప్రత్యామ్నాయాల వినియోగంపై అవగాహన కల్పించే దిశగా ప్రయత్నిస్తాననని విద్యార్థులు, ప్రజలతో ఆమె ప్రతిజ్ఞ చేయించారు. వేడి పదార్థాలను ప్లాస్టిక్ వాటిలో తింటే కాన్సర్ వస్తుందని దీర్ఘకాలంలో కాన్సర్ లాంటి వ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు.

ప్రజల సహకారం అవసరం

విశాలాంధ్ర-ధర్మవరం: ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. శనివారం పోతుకుంట గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దే ప్రయత్నాల్లో భాగంగా విస్తృతంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ, డిప్యూటీ ఎంపీడీఓతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, జడ్.పి.హెచ్.ఎస్, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ప్లాస్టిక్ వల్ల భూమి, నీరు, జీవవైవిధ్యంపై కలిగే దుష్ఫలితాలను వివరించారు.

బాబు షూరిటీ..మోసం గ్యారెంటీని ప్రజల్లోకి తీసుకెళ్దాం

మడకశిర సమన్వయకర్త ఈరక్కప్ప, వజ్ర భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర-రొళ్ల: బాబు షూరిటీ-మోసం గ్యారంటీని ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని వైసీపీ శ్రేణులకు మడకశిర సమన్వయకర్త ఈరక్కప్ప, పార్టీ రాష్ట్ర జాయింట్ కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం స్థానిక శ్రీలక్ష్మి నరసింహ స్వామి కమ్యూనిటీ భవనంలో బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను చంద్రబాబు ఏనాడూ పూర్తిగా అమలు చేసిన చరిత్ర లేదన్నారు.కూటమి పాలన పై ఏడాదికే అన్ని వర్గాల నుంచి ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు ఈనెల 22 నుంచి 30వ తేది లోపు కమిటీలను ఏర్పాటు చేసి అ కమిటీలా ద్వారా ఇంటికి వెళ్లి బాబు షూరిటి-మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి హెచ్.బి నరసేగౌడు, వైకాపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి, జడ్పిటిసిలు అనంతరాజు, భూతరాజు వైకాపా మండల కన్వీనర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థినులకు వసతులు కల్పించాలి

ఆర్డీవో మహేష్..

విశాలాంధ్ర-ధర్మవరం : విద్యార్థినులకు ప్రభుత్వం కల్పించే అన్ని వసతులు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్డీఓ మహేష్ తెలిపారు. శుక్రవారం రాత్రి మోటుమర్ల గ్రామంలోని కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం హాస్టల్, తరగతి గదులు రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థినీలతో ముచ్చటిస్తూ తమకేమైనా సమస్యలు ఉన్నాయా? ఉంటే తెలిపితే సత్వరమే పరిష్కరిస్తామని తెలిపారు. మినరల్ వాటర్ మాకు లేదని, మామూలు ట్యాంక్ నీళ్ల మాత్రమే త్రాగడానికి ఇస్తున్నారని విద్యార్థినీలు తెలిపారు. దీంతో అప్పటికప్పుడే అక్కడే ఉన్న మినరల్ వాటర్ మిషన్ను పరిశీలించి, ఎందుకు మినరల్ వాటర్ ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మరుశట్టి రోజు నుంచి తప్పనిసరిగా విద్యార్థినిలకు మినరల్ వాటర్ ఇవ్వాలని ఆదేశించారు. అంతేకాకుండా మరుగుదొడ్ల విషయంలో బాలికలు కొత్త సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటి వివరాలు మాకు తెలిపితే తప్పక పరిష్కరిస్తామన్నారు. రాత్రిపూట తప్పనిసరిగా హాస్టల్ వార్డెన్లు హాస్టల్లోనే నిద్రించాలని, లేనియెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉత్తమ విద్యను బాలికలకు అందించాలని, వచ్చే సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలు మరింత మెరుగుపడాలని వారు సూచించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్లు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఏడు శనివారాల వ్రతం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శ్రీనివాస నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏడు శనివారాల వ్రతం (రెండవ వారం) 40 మంది మహిళలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు అర్చకులు రాజేష్ ఆచార్యులు తెలిపారు. ఆలయ కమిటీ ధర్మకర్తలు చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్, జింకా రాజేంద్రప్రసాద్, చెన్నం శెట్టి శ్రీనివాసులు చెన్నం శెట్టి రమేష్‌లు వ్రతానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. అర్చకులు వెంకటేశ్వర స్వామి వారిని వివిధ పూలమాలలతో పట్టు వస్త్రాలతో తులసి ఆకులతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటువంటి వ్రతం చేపట్టడం పట్ల భక్తాదులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ప్లాస్టిక్ రహిత సమాజం ముద్దు

విశాలాంధ్ర-ధర్మవరం: అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్ది దేశంలోనే అగ్రగామిగా నిలపాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, అందులో భాగంగా ధర్మవరం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రతినెలా మూడో శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛదివస్' ఒక్కో నెల ఒక్కో థీమ్‌తో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించామని ప్రిన్సిపాల్ ప్రశాంతి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలు గురించి తెలియజేస్తూ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించామని తెలిపారు. ఎన్ఎస్ఎస్‌పిఒ. కుల్లాయిరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-ధర్మవరం: నేటి విద్యా విధానంలో ఆధునిక కంప్యూటర్ విజ్ఞానమును పెంపొందించడమే మా పాఠశాల లక్ష్యమని ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప్ సింగ్ తెలిపారు. శనివారం పాఠశాలలో సైబర్ స్కేల్ అనుసంధానమైన సంస్థలోని పిల్లలకి రోబోటిక్స్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై పట్టు సాధించడం కోసం వారిలోని సృజనాత్మక శక్తిని వెలికి తీయడం కోసం కార్యక్రమాన్ని చేపట్టారు. కంప్యూటర్ల టీచర్లు పిల్లలకు రోబోటిక్ విజ్ఞానం గొప్పతం, డిజి ల్యాబ్‌ను వివరంచారు. కార్యక్రమంలో డీన్ భాస్కర్, సీఈఓ రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఏవో రంగారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

27న యోగాసనా స్పోర్ట్స్ పోటీలు

విశాలాంధ్ర-ధర్మవరం: యోగాసనా స్పోర్ట్స్ పోటీలు ఈనెల 27వ తేదీన జిల్లా పోటీలను పట్టణంలోని బిఎస్సార్ బాలికల పురపాలక ఉన్నత పాఠశాల యందు నిర్వహిస్తున్నట్లు యోగ మాస్టర్ ఈశ్వరయ్య తెలిపారు. ఈ మేరకు శనివారం సాంస్కృతిక మండలిలో కరపత్రాలను విడుదల చేశారు. పది సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు వయసు గలవారు ఈ పోటీలలో యోగా సాధకులుగా పాల్గొనవచ్చునని తెలిపారు. అన్ని రోగాలకు నివారణ యోగా ఒక్కటే అని తెలిపారు. నేడు దేశ ప్రపంచ స్థాయిలలో యోగాకు ఎంతో ప్రాముఖ్యత ఉందని చిన్ననాటి నుండే యోగాను అభ్యసనం చేసుకుంటే జీవితంలో రోగాలు రావు అని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సత్రశాల ప్రసన్నకుమార్, సోలిగాళ్ళ వెంకటేశులు, కట్టా రవి, ఆదినారాయణ, వెంకట లక్ష్మయ్య, తిరుమలేష్, సాయి ప్రసాద్, నాగరాజు, బాబ్జాన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజంగా ఏర్పడాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్లాస్టిక్ రహిత సమాజంగా ఏర్పడాలి అంటే అందరి సహకారం ఎంతో అవసరమని ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ తిపేంద్ర నాయక్ తెలిపారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వైద్యులు సిబ్బంది చేత సూపర్డెంట్ తిప్పేంద్రనాయక్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ప్లాస్టిక్ వినియోగం నష్టాలు ఉండరాదని, ప్రజల్లోకి అవగాహన కల్పించుట వైద్యులు, సిబ్బంది బాధ్యత ఉందన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల జరిగే అనర్థాలను కూడా వివరించారు. ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అంతేకాకుండా జీవ వైవిధ్యం పై కలిగే దుష్ఫలితాలను కూడా వివరించడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయాలని వారు తెలిపారు. మానవాళి మనుగడకు ప్లాస్టిక్ను నిర్మూలించడంలో ఎంతో కృషి అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ నరసింహులు, వైద్యులతో పాటు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఉదయ భాస్కర్, సిస్టర్లు, హెడ్ నర్సులు, పాల్గొన్నారు.

ధర్మవరం సిద్దయ్యగుట్టలో పరిశుభ్రత చర్యలు ..

విశాలాంధ్ర-ధర్మవరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఇటీవల నిర్వహించిన ప్రజాసంక్షేమ పాదయాత్రలో భాగంగా సిద్దయ్యగుట్ట ప్రాంతాన్ని నియోజకవర్గ మంత్రి ఇంచార్జ్ హరీష్ బాబు సందర్శించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పర్యవేక్షణలో, మున్సిపల్ కమిషనర్ శ్రీ ప్రమోద్ కుమార్ సమన్వయంతో, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు కలిసి పెద్ద ఎత్తున శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. చెత్త కుప్పలు, వదిలివేసిన పొదలను తొలగించి, ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా మార్చారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ %-% ప్రజల భద్రత మనకు ముఖ్యం. మంత్రి పాదయాత్రలో వచ్చిన ప్రతి ఫిర్యాదిపై స్పందించడమే కాదు, పరిష్కారం కూడా అందించాలన్నదే మా లక్ష్యం. ఈ ప్రాంతాన్ని పూర్తిగా అభివృద్ధి చేసి, భవిష్యత్తులో విషసర్పాల బెడద లేకుండా పార్క్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. వాకింగ్ ట్రాక్ కూడా ఏర్పాటు చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, డి ఈ వీరేష్, మున్సిపల్ సిబ్బంది, పట్టణ అధ్యక్షులు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు ఓబులేష్, మైనార్టీ నాయకులు నబి రసూల్, ఎన్డీఏ కూటమి నాయకులు పురుషోత్తం గౌడ్, రాజారెడ్డి, గిరిరాజు నగేష్, అడ్డగిరి శ్యామ్, సోమ్లా నాయక్, ఓం ప్రకాష్, డిష్ రాజు, చిన్న లింగమయ్య, గంగాధర్, మహిళా నాయకురాలు జగ్గా నాగరత్నమ్మ, మహాలక్ష్మి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్ల వినియోగం వద్దు..

విశాలాంధ్ర-నంబులపూలకుంట : నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే భారీగా జరిమానా విధిస్తామని ఎంపీడీవో పార్థసారథి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు అన్ని పంచాయతీల్లో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ఒకసారి మాత్రమే ఉపయోగించి పారవేసే ప్లాస్టిక్ వస్తువులను వాడిన, అమ్మిన వారికి మొదటిసారి రూ.2,500లు గరిష్టంగా రూ.25 వేల వరకు జరిమానా విధిస్తామని హెచ్చరిం చారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మాధవరెడ్డి,ఎంఈవో సుబ్బిరెడ్డి, హెచ్ఎం మోహన్ రెడ్డి, కార్యదర్శి రమేష్, ఉపాధ్యా యులు రమణయ్య, నందీప్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మీయ వీడ్కోలు.. సన్మానం

విశాలాంధ్ర-రొద్దం: గోనీ మేకలపల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులు భారతి, పాఠశాల కమిటీ చైర్మన్ మనోహర్, ఉపాధ్యాయులు స్వర్ణలత, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి.. తొమ్మిది సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలు వరలక్ష్మి పాఠశాలలో పిల్లలకు విద్యా విద్యా బుద్ధులు నేర్పి క్రమశిక్షణ పాఠశాల అభివృద్ధికి కృషి చేసినందుకు ఆమె సేవలను గుర్తించి ఆత్మీయ వీడ్కోలు సన్మానం నిర్వహించారు కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE DHARMAVARAM
O.S.. NO. 28/2024

Between:

C. Ramanamma & others ... Plaintiffs
v/s
The regional superindent of posts & telegraphs & others ... Defendants

To
D3) NPS Lite Accounts officer,
NPS Lite Office NSDL Limited Vijayawada,

పై దావాలో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 30-07-2025వ తేది ఉదయం 10-30 గంటలకు వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు మీరు స్వతహాగా కాని లేదా వకీలు ద్వారా కాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలెను. లేనియెడల పైకేసు మీకు పరోక్షమున తీర్మానించెదరని తెలుపడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదాతేది ; - *30-07-2025*

ఇట్లు
డి. విశ్వేశ్వరరావు,
జి.మణికంఠసాయి
అడ్వకేట్స్- ధర్మవరం

చంద్రబాబు ప్రత్యేక చొరవతోనే ఏపి అభివృద్ధి సాధ్యం..

విశాలాంధ్ర-కదిరి : ఇంటింటికి తిరుగుతాం.. చంద్రన్న సుపరిపాలనపై ప్రజలకు వివరిద్దామని మాజీ కౌన్సిలర్ హనుమంతరావు పేర్కొన్నారు శని వారం మున్సిపాలిటీ పరిధిలో 20వార్డులో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి కూటమి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు.కూటమి ప్రభుత్వంలో ఈ ఏడాదిలో అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు ప్రజలు బాధ్యతగా గుర్తుంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో బూత్ కన్వీనర్ కార్తీక్ కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయం

విశాలాంధ్ర-చిలమత్తూరు : మండలంలోని పలగలపల్లి పంచాయతీ నేసేవాండ్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే బాలయ్య ఆదేశాల మేరకు శనివారం మండల కన్వీనర్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యకర్తలతో కలిసి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాల అమలును ప్రజలను అడిగి తెలుసు కున్నారు. కూటమి పాలనపై ప్రజల్లో సర్వత్రా హర్షం వ్యక్తమవు తుందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బయ్యప్ప టిడిపి నాయకులు సురేంద్రబాబు, సుబ్బరాయప్ప, రామచంద్రప్ప, నాగయ్య, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర హెూంమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-అగళి : మడకశిర నియోజకవర్గంలో సుపరి పాలన-తొలి అడుగు కార్యక్రమంలో ఈనెల 21న రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత పాల్గొనడానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని ఆమె పర్యటనను విజయవంతం చేయాలని జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, సింగల్ విండో అధ్యక్షులు కుమార్ స్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శిల్పకెంచు యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్ కోరారు. మడకశిర బహిరంగ సభలో హెూం మంత్రి పాల్గొంటారని, కూటమి నాయకులు, అన్ని వర్గాల ప్రజలు భారీగా తరలిరావాలని కోరారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛభారత్‌తో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు : పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని తహసిల్దార్ శ్రీనివాసుల రెడ్డి, ఎంపీడీఓ శివరాం ప్రతాప్ రెడ్డిలు తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమంపై మండల కేంద్రంలో సచివాలయ సిబ్బంది, అంగన్వాడి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ కూడలిలో మానవహారం ఏర్పడి స్వర్ణాంధ్ర స్వచ్ఛభారత్‌పై నినాదాలు చేశారు. ప్రతి ఒక్కరు సింగల్ యూస్ ప్లాస్టిక్‌ను వినియోగించరాదని ప్లాస్టిక్ వాడడం వలన కలిగే అనర్థాలపైన గ్రామస్తులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ అంజనప్ప, ఎంఈఓ సురేష్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఎంసిసి రమణ నాయక్, పంచాయతీ కార్యదర్శి శంకర్ పాల్గొన్నారు.

పల్లె రఘునాథ్ రెడ్డి ఆరోపణలు దారుణం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ఏబీపల్లి తండాలో గిరిజన భూములపై కుట్రపూరిత ఆరోపణలు, వ్యాపార బంధాల పేరుతో తనపై రాజకీయ దాడి జరగుతోందని, ముదిగుబ్బ ఎంపీపీ గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ విలేకరుల సమావేశంలో పల్లె రఘునాథ్ రెడ్డి పై తీవ్రంగా విరుచుకుపడ్డారు. నాకు రావాల్సిన డబ్బు అడిగానని నాపైనే బురద జల్లడం ఎంత దారుణం అన్నారు. నిజంగా నాకు 240 ఎకరాలున్నాయంటారా? నిరూపిస్తే ముదిగుబ్బ బస్టాండ్‌లో తల తీసుకుంటా!" అంటూ సవాల్ విసిరారు. ఒకే కంపెనీ - నాలుగు డైరెక్టర్లు - బురద మాత్రం నాపైనే? "పల్లె రఘునాథ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నేను నాలుగు మంది ఒకే ప్రైవేట్ కంపెనీలో డైరెక్టర్లు. అందులో నాకు రావాల్సిన అమౌంట్ అడిగినందుకు నన్నే టార్గెట్ చేయడం నీచమైన రాజకీయ ప్రయోగం" అని మండిపడ్డారు.

అమడగూడలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-అమడగూరు : మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి దేవాలయం ఆవరణ ప్రాంగణంలో శనివారం జానపద వృత్తి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో తిరుపతి పట్టణానికి చెందిన రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృందం చె మండల వ్యాప్తంగా యూరాలజీ,నెఫ్రాలజీ, జ్వరం, మలేరియా, టైఫాయిడ్,చెవి,ముక్కు, గొంతు వ్యాధులకు మరియు స్త్రీలకు సంబంధించి ఆరోగ్య సమస్యలకు ఉచితంగా వైద్యం చేసి, ఉచిత మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి వైద్య బృందం, మండల జానపద కళాకారుల బృందం పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం ..

విశాలాంధ్ర-గాండ్లపెంట: ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకం నిషేధించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఎంపిడిఓ వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు వాడకం వలన పర్యావరణం దెబ్బ తింటున్నందున్న ప్రభత్వం ప్లాస్టిక్ వాడకం నిషేధించిందని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. తహసీల్దార్ బాబురావు మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు వాడిన తర్వాత చెత్తలో వేస్తున్నారని, ఆ చెత్తను ఎరువుగా వాడితే అవి వ్యవసాయ భూముల్లో కలిసి పోయి పంటలు సరిగా పండవని తెలిపారు. ప్లాస్టిక్ కవర్లు విక్రయించే వారికి జరిమానా విధిస్తామని పేర్కొన్నారు. ఎంఈవో క్రిష్ణా నాయక్, పంచాయతీ సిబ్బంది,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫ్లోర్ బాల్ జిల్లా స్థాయి జట్టు ఎంపిక

విశాలాంధ్ర-బుక్కపట్నం: రాష్ట్రస్థాయి ఫ్లోర్ బాల్ పోటీల్లో పాల్గొనే అండర్ 14, 19 విభాగాలలో జిల్లా జట్టును మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఎంపిక చేశారు. శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగదీష్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించగా దాదాపు 50 మంది విద్యార్థులు పాల్గొనగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు ఆగస్టు 3వ తేదీన పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగే రాష్ట్రస్థాయి 19వ ఫ్లోర్ బాల్ పోటీలలో ఉమ్మడి జిల్లా తరఫున పాల్గొంటారని తెలిపారు. పోటీలలో జిల్లా ఫ్లోర్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ పూల ప్రసాద్, పీడీలు రామకృష్ణ, ఉషారాణి, స్వర్ణకుమారి పాల్గొన్నారు.

గుట్టుచప్పుడు కాకుండా డబ్బులు డ్రా చేసిన టిఎల్ఎఫ్ గ్రూప్..

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు 220 మందికి చెందిన రూ.13,32,743 లక్షల డబ్బులు ఈఎస్ఐ అమౌంటు, ఈఎస్ఐ ఆఫీసులో కట్టకుండా, టిఎల్ఎఫ్ గ్రూపు వారి దగ్గరే ఈ డబ్బు అంతా ఉంచుకున్నారని, ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో కార్మికులు శనివారం తెలిపారు. వారు మాట్లాడుతూ, గత సంవత్సరం అక్టోబర్ 10వ తేదీన 4,94,000 లక్షల రూపాయలును టిఎల్ఎఫ్ గ్రూప్ వారు సిఐటియు యూనియన్ లీడర్ గురునాథ్ అనే మేస్త్రి అడ్డదారుల చెక్కు రూపంలో చప్పుడు కాకుండా డ్రా చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు అప్పుడున్న మున్సిపల్ కమిషనర్ కు ఈ సొమ్మును రికవరీ చేయాలని, టీఎల్ఎఫ్ వారిపైన, దీని వెనుక ఎంత మంది హస్తం ఉన్నదో వారిపైన చర్యలు తీసుకోవాలన్నారు. క్రిమినల్ కేసులు పెట్టాలని విధుల నుంచి తొలగించాలని 14/10/24 తేదీ నుండి అనేక ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జాయింట్ కలెక్టర్‌కు కూడా ఈ విషయంపై వినతిపత్రం ఇచ్చినా ఫలితం శూన్యం అన్నారు. నూతనంగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునకు, సమస్య పరిష్కారం చేయలేదని, ఇప్పటికైనా కార్మికుల ఈఎస్ఐ పీఎఫ్ సొమ్మును రికవరీ చేసి, సంబంధిత హిందూపురం మున్సిపల్ ఈఎస్ఐ నెంబర్ 79000483520000908 ఈఎస్ఐసి హెడ్ ఆఫీసులో జమ చేయాలని, లేని పక్షాన సోమవారం కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీగా హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సిద్ధగిరి సురేష్, హైకోర్టు న్యాయవాది బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపకులు శివరామకృష్ణ, ఎస్సీ, యస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రామంజి, యూనియన్ అధ్యక్షులు ముత్యాలప్ప, ఈరప్ప, కే.వెంకటేష్, ఫిలిప్ పాల్గొన్నారు

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 20, జూలై 2025

చౌడేశ్వరి జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని తొగటవీధిలో గల శ్రీ శాతకళా చౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారి 30వ జయంతి ఉత్సవ వేడుకలు ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఐదు రోజులు పాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి సంఘం కమిటీ వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేడుకలను విజయవంతం చేయుచుటకు ఎంతోమంది దాతలు ముందుకొచ్చి తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించడం పట్ల వారు పేరుపేరునా దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈనెల 20వ తేదీన అమ్మవారికి పూరి అలంకరణ, కుంకుమార్చన, 21వ తేదీన అమ్మవారికి గాజుల అలంకరణ, 22వ తేదీన అమ్మవారికి కూరగాయల అలంకరణ (శాఖాంబరి అలంకరణ), 23న అమ్మవారి పుట్టిన రోజు సందర్భంగా నూతన పట్టు వస్త్రములచే అలంకరణ, సాయంత్రం ఉయ్యాల ఉత్సవము, ఆలయ కమిటీ తరఫున పేద విద్యార్థులకు ఆర్థిక సహాయ కార్యక్రమాలు, 24వ తేదీన అమ్మవారికి పల్లకి సేవ బోనాల కార్యక్రమం వేపాకుతో అలంకరణ తదితర కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు. కావున భక్తాదులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వానికి పోస్ట్ కార్డుల ఉద్యమం

విశాలాంధ్ర-రొళ్ల: ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేదల మహిళలకు వికలాంగులకు విద్యార్థులకు నిత్యం సేవలందిస్తున్న ఆర్.డి.టి సంస్థకు సంబంధించిన ఎఫ్.సి.ఆర్.ఏ ను పునర్దించాలని కేంద్ర ప్రభుత్వానికి పోస్ట్ కార్డులతో విద్యార్థులు నిరసన తెలిపారు శనివారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అలుపనపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డులను చేత పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను విడనాడుదాం..

విశాలాంధ్ర-అగళి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిసున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం "ప్లాస్టిక్ కాలుష్య నివారణపై స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల నుండి మండల కేంద్రంలోని ప్రధాన రోడ్లలో బిసి బాయ్స్ హాస్టల్ విద్యార్థులు వార్డెన్ సికిందర్ బాషా ఆధ్వర్యంలో విద్యార్థుల చేత అవగాహన ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ఆవరణంలో మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ వాడకాన్ని విడనాడు దాం.. పర్యావరణాన్ని కాపాడుదామని నినాదాలు చేశారు. చిల్లర అంగళ్లు, హోటల్లు వ్యాపారులకు ప్లాస్టిక్‌ను వాడకుండా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్ డీఎల్‌పిఓ శివ నారాయణ రెడ్డి, ఎంఈఓ చంద్రశేఖర్ నాయుడు, ఐసిడిఎస్ ఏపీఓ మంజునాథ్, వ్యవసాయ అధికారి నాగరాజు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే భారీ జరిమానా

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే భారీగా జరిమానా విధిస్తామని తాహశీల్దార్ శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు అన్ని పంచాయతీల్లో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కేశవరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్లాస్టిక్ అమ్మకాలపై దుకాణదారులకు నోటీసులు అందజేశారు. కార్యక్రమంలో ఎం జె పి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్,డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు నాయక్, మండల వ్యవసాయ అధికారి వీరనరేష్,పంచాయతీ కార్యదర్శి రెడ్డిప్రకాష్, ఎం జె పి కళాశాల అధ్యాపక బృందం పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ శానిటరీ సెక్రెటరీకు ఘన సన్మానం

విశాలాంధ్ర-గుత్తి: ఆర్ఎస్‌లో అయ్యప్ప కాలనీ వాసుల ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మాజీ సభ్యురాలు ద్రాక్షయని అధ్యక్షతన గుత్తి మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కోనేటి గంగాభవాని శానిటరీ సెక్రెటరీకు శనివారం సుజాత లక్ష్మి రుక్సానా బేగం కేశమ్మ శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జియం భాష కాలనీవాసులు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో కాలనీ వాసులకు చేసిన సేవలకు గంగ భవాని చేసిన సేవలు మరువలేనివని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బోస్, రమేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి : ఎంపీడీవో

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ప్లాస్టిక్ వాడకాన్ని ప్రజ్ఞలు తగ్గించాలని బొమ్మనహాళ్ ఎంపీడీఓ విజయభాస్కర్, డిప్యూటీ ఎంపీడీఓ దాస్ అన్నారు. శనివారం మండల వ్యాప్తంగా స్వచ్ఛాంధ్ర స్వర్ణఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలకు కాయగూరలు వాడకం కోసం క్యారీ బ్యాగ్లను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ వాడకుండా ఈ క్యారీ బ్యాగుల్లోనే వస్తువులు తెచ్చుకోవాలని ప్లాస్టిక్ వాడడం వల్ల అనారోగ్యాన్ని కొని తెచ్చుకోని ఉంటుందని తెలిపారు. మన ఇళ్లల్లో తడి పొడి చెత్తలను ప్రతి రోజు గ్రీన్ అంబాసీడర్లకు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు తదిరతులు పాల్గొన్నారు.

అట్టహాసంగా స్వచ్ఛంద్ర స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీలో శనివారం అట్టహాసంగా స్వచ్ఛంద స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ లలిత, ఎంపీడీవో రవి ప్రసాద్, ఈఓఆర్‌డి సతీష్, కార్యదర్శి గౌస్ సాహెబ్ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ-దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బందితో పాటు వివిధ ప్రభుత్వ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకంతో అనర్థాలు అధికం

విశాలాంధ్ర-కణేకల్లు : నెలలోని ప్రతి మూడో శనివారం ఆంధ్రప్రదేశ్‌లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బంది మెడికల్ సిబ్బంది హై స్కూల్ విద్యార్థులతో కలిసి మండల కేంద్రంలో బస్టాండ్ సర్కిల్లో ర్యాలీగా వచ్చి మానవహారంగా నిలబడిస్వర్ణాంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ మన దిన చర్యలో భాగంగా ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని, ప్లాస్టిక్ వాడకం వల్ల వాతావరణం కలుషితమై ప్రకృతి కి, జీవాలకు తీవ్ర నష్టం నష్టం వాటిల్లుతుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రసాద్ పంచాయతీ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకంతో చాలా అనర్థాలు

విశాలాంధ్ర-అనంతపురం: నెలలోని ప్రతి మూడో శనివారం ఆంధ్రప్రదేశ్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ షారోన్ సోనియా ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. 2021, 2022 బ్యాచ్ వైద్య విద్యార్థులకు బీట్ ప్లాస్టిక్ అనే థీమ్ పై పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలను ప్రిన్సిపాల్ సారధ్యంలో నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా మాట్లాడుతూ మన దిన చర్యలో భాగంగా ప్లాస్టిక్ ని పూర్తిగా నిషేధించాలని, ప్లాస్టిక్ వాడకం వల్ల వాతావరణం కలుషితమై ప్రకృతి కి, జీవాలకు చాలా నష్టం వాటిల్లుతుందని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వైద్య విద్యార్థులు అభినవ్, అమృత, రుకియా అంజుమ్, భువనేష్, హర్ష శ్రీ విష్ణు, శశాంక్, యామిని ప్రియ, ముక్త శ్రీ, శ్రీ సాయి, గాయత్రి, సాహితి, సాయి శ్రీ లాస్య లకు ప్రశంస పత్రాన్ని మెడల్స్ ను ప్రిన్సిపాల్ డాక్టర్ షారన్ సోనియా అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్‌లు ఆచార్య డాక్టర్ శంషాద్ బేగం, ఆచార్య డాక్టర్ శంకర్, సాస నోడల్ ఆఫీసర్ ఆచార్య డాక్టర్ శివ శంకర్ నాయక్, అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్లు డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, నరసింహ నాయక్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఆచార్య డాక్టర్ వాల్మీకి శ్రీనివాస్, సీనియర్ ప్రొఫెసర్లు ,తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్లిక్ వద్దు.. పేపర్ బ్యాగులు ముద్దు

విశాలాంధ్ర-పెనుకొండ : ప్లాస్టిక్ వద్దు పేపర్ బ్యాగ్‌లు ముద్దు.. పర్యావరణం కాపాడుదామని శనివారం మంత్రి సవిత పెనుకొండ పట్టణంలో విద్యార్థులు నాయకులు కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ సర్కిల్ వద్ద విద్యార్థులతో మానవహారం నిర్వహించి పర్యావర ణాన్ని కాపాడుదామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకు నేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. బజారు లో వస్తువులు కొన్న సమయంలో ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించడం ప్రతి ఒక్కరికి అలవాటుగా మార డం విచారకరమన్నారు. వాటిని వాడి ఎక్కడపడితే అక్కడ పారవేయడం వల్ల పర్యావరణం కలుషిత మయ్యే ప్రమాదముందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నా ఎవరిలోనూ మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటి పచ్చదనం పెంపొందేలా చూడాలని కోరారు. ప్లాస్టిక్ కవర్, వస్తువుల వాడకాన్ని ప్రతి ఒక్కరు నిషేధించాలని, పేపర్ సంచులు వాడి పర్యావర ణాన్ని కాపాడాలని స్థానిక వ్యాపారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద రావు, ఎమ్మార్వో స్వాతి, మున్సిపల్ కమిషనర్ సతీష్ కూటమి నాయకులు కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చెరువులకు నీరు నింపుతాం

విశాలాంధ్ర-నల్లమాడ: పుట్టపర్తి నియోజకవర్గంలో కృష్ణా జలాల నుంచి సాగనీరు తాగనీరు కోసం రూ 7.80 కోట్ల రూపాయలతో 193 చెరువులకు నీరు దింపేందుకు మాజీ మంత్రి ఇన్చార్జ్ పల్లె రఘునాథరెడ్డి పిలుపునిచ్చారు. శని వారం మండలంలోని రాగాలపల్లి వద్ద స్వచ్ఛంద సంస్థ రెడ్స్ అధ్యక్షురాలు భానుజా ఆధ్వర్యంలో 15 లక్షలతో నూతనంగా నిర్మించిన స్వశక్తి సేంద్రీయ అటవీ ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సహాయక సంఘం గోదాం నిర్మించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రితో పాటు రాష్ట్ర బీసీ చేనేత సంక్షేమ మంత్రి సవితమ్మ, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డిలు చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రిప్పులు, స్ప్రింక్లర్లు, తుంప సేద్యంతో నీటి ఆదా చేయ వచ్చునని తెలిపారు. మండలంలోని వ్యవసాయ రైతులు పండ్ల మొక్కలు పెంచడంతో అధిక లాభాలు సాధించవచ్చునని సూచించారు. సిరి ధాన్యాలు పండించడంతోపాటు వాటిని ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యం మహా భాగ్యంగా ఉంటుందని రైతులకు తెలియజేశారు. గత వైఎస్ఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాలలో విఫలమైందని వారు మండిపడ్డారు. సాగనీరు తాగనీరు 3900 కోట్లు కోట్లతో ఎస్ఎంఎస్ ను ఇచ్చి పోలవరం నుంచి నీళ్లు విడుదల చేసి రాయలసీమను సస్యశ్యామలంగా చేయడమే చంద్రబాబునాయుడు ధ్యేయమన్నారు. అనంతరం వారి చేతుల మీదుగా పండ్ల మొక్కల పంపిణీ చేశారు. ఇటు వంటి కార్యక్రమాలు చేసినందుకు భానూజాకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు సామకోట ఆదినారాయణ, ఎల్ఐసి నర్సింలు, సింగల్ విండో అధ్యక్షులు రమణారెడ్డి, మాజీ కన్వీనర్ కేశవరెడ్డి , డా బుట్టినాగభూషణం నాయుడు, రెడ్స్ సంస్థ స్టేట్ కోఆర్డినేటర్లు మనోహర్,సుదర్శన్, ఉద్యానవనం శాఖ అధికారి నవీన్, డిపిఎమ్ నాయక్, కోఆర్డినేటర్లు ఎల్లప్ప, గంగరాజు, డైరెక్టర్లు నాయకులు తదితర రైతులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు వందశాతం అమలు అ)తున్నాయని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం నేరవేర్చిన సంక్షేమ పథకాల వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ హనుమంతరెడ్డి, తుంగభద్ర పాజెక్ట్ కమిటీ చైర్మన్ కేశవరెడ్డి, మండల కన్వీనర్ బలరామిరెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు కొత్త పల్లి మల్లికార్జున, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల మైక్రో ప్లాస్టిక్‌పై అవగాహన

విశాలాంధ్ర-అనంతపురం: స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో నేడు సాస సాస టీమ్ ఎకో క్లబ్, వృక్షశాస్త్ర విభాగం వారి సంయుక్త ఆధ్వర్యంలో మైక్రో ప్లాస్టిక్‌ల గురించి, వీటి వల్ల కలిగే అనార్థాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కెమిస్ట్రీ అధ్యాపకుడు డా.నరసింహారెడ్డి మాట్లాడుతూ మైక్రో ప్లాస్టిక్లు మానవ శరీరంలోకి ఏఏ మార్గాల ద్వారా వెళతాయో,వాటి వల్ల కలిగే అనార్థాలు, వీటిని ఎలా నివారించవచ్చో తెలియజేశారు. అలాగే ఎస్ ఏ ఎస్ ఏ టీమ్ మెంబెర్ డాక్టర్ బృందా మాట్లాడుతూ ప్లాస్టిక్ లకు ప్రత్యామ్నాయ వస్తువుల గురించి అమ్మాయిలు ప్లాస్టిక్ వస్తువులను సౌందర్య సాధనాలను వినియోగించడం వల్ల జరిగే నష్టాలు గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ ఏ ఎస్ ఏ కోర్డినేటర్ విష్ణు ప్రియ, ఎకో క్లబ్ కన్వీనియర్ డాక్టర్ పి.అమృతలక్ష్మి, అక్బర్ బాషా,నారాయణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తేజస్విని, అజయ్ కుమార్, చంద్రశేఖర్, ఫణి రాజ్, అక్షయ, మైత్రి, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ ఎస్సైకి సీఐగా పదోన్నతి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పోలీస్‌స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న జనార్దన్ నాయుడుకు సీఐగా శనివారం పదోన్నతి దక్కింది. 2010 సంవత్సరం బ్యాచ్‌కి చెందిన ఈయన ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహించారు.

యాడికిలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలో ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఇంచార్జ్ యాడికి పంచాయతీ అధికారి శశికళ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా యాడికి సర్పంచ్ పందు అనురాధ ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్ హాజరయ్యారు. సందర్భంగా శశికళ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించాలని, ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ ను వాడడం నిషేధించాలని, వాటి వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, ప్లాస్టిక్ రహిత పంచాయితీగా ఏర్పడేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు పరమేష్ పంచాయతీ అధికారి శ్రీనివాసులు ఆరోగ్య సిబ్బంది రాంప్రసాద్ గౌడ్ సచివాలయ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సీతారామ లక్ష్మణ ఆంజనేయులకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-అమడగూరు: మండల పరిధిలోన ఏ.కొత్తపల్లి గ్రామంలో వెలసియున్న శ్రీ సీత రామ లక్ష్మణఅభయ ఆంజనేయస్వాముల ఆలయాలలో శనివారం గ్రామస్తులు వల్లిపి వార్త రమణ కుటుంబ సభ్యులు రెండు దేవాలయాల్లో ఘనంగా స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. గ్రామస్తులు వల్లిపి రామప్ప, దేవర కుటుంబసభ్యులు స్వాముల వారికి నూతన వస్త్రాలు ధరించి వివిధ రకాల పుష్పలతో ఆలయ పూజారి రాజేష్ స్వాముల వారికీ ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. విచ్చేసిన భక్తదులకు పంచామృత తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆదిలక్ష్మమ్మ,అనురాధ, వేద హర్ష అవినాష్, దాది రెడ్డి, లక్ష్మినారాయణ కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధిపై శిక్షణ

విశాలాంధ్ర - అగళి : పంచాయతీల అభివృద్ధికి ప్రతి అధికారి తోడ్పాటు అందించాలని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ తహశీల్దార్ సుబ్బారావు తెలిపారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల, గ్రామ స్థాయి అధికారులతో పంచాయతీ అభివృద్ధి సూచిక 2.0 పై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీ రాజేంద్రప్రసాద్ ఎం ఇ ఓ చంద్రశేఖర్ నాయుడు ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి ఎ పి ఓ మంజునాథ్,మండల వ్యవసాయ అధికారి నాగరాజు జూనియర్ సహాయకులు అమృతవల్లి పంచాయతీ కార్యదర్శులు రంగనాథ్, ఫణిరాజు, సచివాలయం సిబ్బంది వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖలో స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రతి నెల మూడో శనివారం నిర్వహించేటువంటి "స్వచ్ఛ ఆంధ్ర "కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.దేవి తమ కార్యాలయ సిబ్బందితో కలిసి కార్యాలయం ఆవరణం నందు ప్రాంతాన్ని శుభ్రపరచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వారు నివసించే ప్రాంతంలో, వారు పనిచేసే ప్రాంతంలో పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని అన్నారు. కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, ప్రోగ్రాం అధికారులు డా. యుగంధర్, డా.నారాయణస్వామి ,డా విష్ణుమూర్తి ,డా నరేంద్రరెడ్డి, హెచ్ ఈ ఈ ఓ నాగరాజు,డెమో త్యాగరాజ్ ,ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ ,పి యం ఓ నాగన్న ,ఎన్ హెచ్ ఎం కిషోర్ కుమార్, పణి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను ముఖ్యమంత్రి చేసుకొందాం

విశాలాంధ్ర-అగళి : వైకాపా నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి రాబోవు రోజుల్లో జగన్ ముఖ్యమంత్రి చేసుకుందామని రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ వజ్ర భాస్కర్ రెడ్డి తెలిపారు. స్థానిక శంకరేశ్వర స్వామి దేవాలయం లోను రాగినింగనపల్లి గ్రామంలోనూ శనివారం బాబు షూరిటీ మోసం గ్యారంటీపై నాయకులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు షూరిటీ-మోసం గ్యారంటీని ఇంటిటికి వెళ్లి ప్రజలకు వివరించాలని తెలిపారు. ఎన్నికలు సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను చంద్రబాబు ఏనాడూ పూర్తిగా అమలు చేసిన చరిత్ర లేదన్నారు. ప్రతి పంచాయతీలోనూ గ్రామ కమిటీలను ఎన్నుకొని తద్వారా పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త ఈరలకప్ప,మాజీ మంత్రి హెచ్.బి నరసేగౌడు, రాష్ట్ర కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి, జడ్పీటీసీలు అనంతరాజు భూతరాజు, మండల కన్వీనర్ శ్రీనివాస్ మండల జెసిఎస్ కన్వీనర్ మహేంద్ర, సర్పంచ్ ముద్దరాజు,సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ఉచితం : బ్యాంక్ ఆఫ్ బరోడా

విశాలాంధ్ర-గుంతకల్లు: బ్యాంక్ ఆఫ్ బరోడా 118 వ ఫౌండేషన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నెలగొండ ఎంపీపీ స్కూల్‌కి 15వేల రూపాయలు ఆర్వో డిస్పోజర్ వాటర్ ప్లాంట్ అందించిన గుంతకల్ బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ దిలీప్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్ మండలం నెలగొండ గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలోని స్కూల్ పిల్లలు త్రాగునీటి కోసం గుంతకల్ బ్యాంక్ ఆఫ్ బరోడా 118వ ఫౌండేషన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బ్యాంక్ వారి సహకారంతో 15 వేల రూపాయలు ఆర్ఓ డిస్పోజర్ ప్లాంట్‌ను ఉచితంగా స్కూలుకు ఇవ్వడం జరిగింది. శనివారం బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ దిలీప్ నెలగొండ గ్రామంలోని ఎంపీపీ స్కూల్‌కు వచ్చి స్వయంగా తన సిబ్బందితో స్కూల్ హెడ్మాస్టర్ హరి ప్రసాద్ రెడ్డికి అందించారు. అనంతరం గ్రామ సర్పంచ్ పాటిల్ భాగ్యమ్మ మాట్లాడుతూ మా గ్రామానికి వచ్చి మా స్కూలుకు మీ వంతు సహకారం అందించినందుకు కృతజ్ఞతలుతెలియజేస్తున్నామని అదేవిధంగా మేనేజర్ దిలీప్‌కి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా అసిస్టెంట్ మేనేజర్ రాజేంద్ర కుమార్,సిబ్బంది బ్యాంక్ బిజినెస్ కరస్పాండెంట్ మధు,మరియు స్కూల్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం

విశాలాంధ్ర-రొళ్ల: మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రత్నగిరి,అలుపనపల్లి క్లస్టర్లలో శనివారం కాంప్లెక్స్ సమావేశాలను ప్రధానోపాధ్యాయులు డి.రవిక్రిష్ణ అధ్యక్షతన సమావేశ నిర్వహించారు.ఈ సమావేశానికి క్లస్టర్ పరిధిలో ఉన్న పాఠశాలలో గల ఉపాధ్యాయులు హాజరయ్యారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్లస్టర్ సమావేశాన్ని మండల విద్యాధికారి ఎస్.ఎన్ శ్రీధర్ సందర్శించారు.ముఖ్యంగా చివరి సంవత్సరం ఫలితాలు సి.డి గ్రేడ్ విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళిక,టీచర్ హ్యాండ్ బుక్ గురించి,జూలై నెలకు సంబంధించి సిలబస్ తదితర అంశాలు చర్చించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ లోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.అనంతరం దొమ్మరహట్టి ప్రాథమిక పాఠశాల సందర్శించి వర్క్ బుక్ లను విద్యార్థుల మధ్యాహ్నా భోజనం ఎఫ్-ఏ-1 పరీక్షలకు సన్నద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు.

రాష్ట్ర హెూం మంత్రి పర్యటనపై నిఘా

విశాలాంధ్ర-గుడిబండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత ముఖ్యఅతిథిగా పాల్గొంటున్న సందర్భంలో ఆమె పర్యటిస్తున్న గుడిబండ మండల కేంద్రంలోని సుపరిపాలన తొలి అడుగు పర్యటిస్తున్న నేపథ్యంలో పెనుగొండ డిఎస్పి నర్సింగరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి లతో కలసి ఆమె పర్యటిస్తున్న స్థలాలను పరిశీలించి ప్రత్యేకంగా ఉంచినట్లు పోలీస్ శాఖ వర్గాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు లక్ష్మీనరసప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ మూర్తి, ఎంపీటీసీ వనజ శశిధర్, సింగల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, తెదేప నాయకులు లాయర్ శివకుమార్,దుర్గేష్, తదితర తెదేప నాయకులు పాల్గొన్నారు.

నిజాయితీగా సేవలు అందిస్తే

ప్రజల గుండెల్లో నిలిచిపోతారు

విశాలాంధ్ర-ఉరవకొండ: క్షేత్రస్థాయిలో నిజాయితీగా పార్టీలు, వర్గాలకు అతీతంగా ప్రభుత్వ నిబంధనలను అనుసరించి ప్రభుత్వ సేవలును ఉద్యోగులు అందించగలిగితే ప్రజల హృదయాల్లో శాశ్వతంగా గుర్తుండిపోతారని అలాంటి సేవలు చేయడంలోనే ఎంతో సంతోషము తృప్తి కలుగుతుందని బంజారా సేవా సంఘం జాతీయ అధ్యక్షులు ఎస్.కె కేశవ నాయక్ పేర్కొన్నారు. శనివారం వజ్రకరూరు మండలం రూపా నాయక్ తండాలో బదిలీ అయిన సచివాలయం ఉద్యోగులు హనుమేష్, దాక్య నాయక్ నీలేశులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేశవ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీ, పదవి విరమణ సర్వసాధారణమని అయితే ఎక్కడ విధులు నిర్వహించిన నిజాయితీ అంకితభావంతో సేవలు చేస్తే ఆదర్శవంతులుగా మిగిలిపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు సుబ్రహ్మణ్యం నాయక్, మాజీ జడ్పిటిసి సభ్యులు తులసీదాస్ నాయక్, విద్యా కమిటీ చైర్మన్ వెంకటేష్ నాయక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

రేపు రాష్ట్ర హెూం మంత్రి పర్యటన..

విశాలాంధ్ర-రొళ్ల: రాష్ట్ర హెూంమంత్రి వంగల పూడి అనిత రేపు మడకశిర పర్యటనను విజయవంతం చేయాలని తెదేపా మండల కన్వీనర్ జీ.కే ఈరన్న,సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి మడకశిర మార్కెట్ యార్డ్ చెర్మన్ బి.ఎస్ గురుమూర్తి తెదేపా కుంచిటిగా ఒక్కలిగా రాష్ట్ర సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏడాది పాలనను పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ "సుపరిపాలన-తొలి అడుగు"కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళుతున్న సందర్భంగా ఈనెల 21న సోమవారం రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగల పూడి అనిత మడకశిర నియోజకవర్గంలో ఈ"సుపరిపాలన-తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొనడానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు పర్యటనను విజయవంతం చేయాలని తెలియజేశారు నియోజకవర్గ ప్రజలతో మడకశిర పట్టణంలో బహిరంగ సభను ఏర్పాటు చేసారని కావున గౌరవ హెూం శాఖ మంత్రివర్యుల పర్యటనను విజయవంతం చేయాలని మడకశి నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ విజ్ఞప్తి చేశారు.

హెూంమంత్రి పర్యటన విజయవంతం చేయండి

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత పర్యటిస్తున్నట్లు మండల తెదేపా ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన సోమవారం రాష్ట్ర హెూంశాఖ మంత్రి పర్యటిస్తున్న క్రమంలో మండలంలోని కూటమి ప్రభుత్వంలోని తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులతోపాటు వివిధ తెదేపా అనుబంధ కమిటీల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

డైట్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర-బుక్కపట్నం: ఉమ్మడి అనంతపురం జిల్లా 2025 విద్యా సంవత్సరానికి గాను డైట్ కళాశాలలో నందు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు జిల్లా ప్రభుత్వ విద్యా శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు 2025 డైట్ సెట్ మొదటి విడత కౌన్సిలింగ్లో 17వ తేదీ నుంచి జూలై 22వ తేదీ వరకు జరగనున్నాయని, మొత్తం కేటాయించబడిన 156 మంది విద్యార్థులకు గాను 19వ తేదీ వరకు జరిగిన అడ్మిషన్లలో 31 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారని తెలిపారు. 31 మంది విద్యార్థులలో 21 మంది విద్యార్థులు ప్రభుత్వ డైట్ కళాశాల నందు, పదిమంది విద్యార్థులు బాలాజీ డైట్ కళాశాల అనంత పురం నందు అడ్మిషన్లు పొందారని తెలిపారు. అడ్మిషన్స్ తీసుకున్న విద్యార్థులు ఈనెల 25వ తేదీ నుంచి తమకు కేటాయించిన కళాశాలలో హాజరుకావాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని తుమకుంట గ్రామంలో పంచాయతీ రాజ్ కమిషనర్ వారి ఆదేశాలు మేరకు శనివారం సర్పంచ్ రత్నమ్మ చిన్నవీరప్ప, ఆధ్వర్యంలో, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్‌లో భాగంగా ప్లాస్టిక్ నిషేధం గురించి, షాప్ యజమానులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. పంచాయతీ సర్పంచ్ రత్నమ్మ చిన్నవీరప్ప, ఎంపీటీసీ సభ్యులు షేక్ షమీమ్ ఉన్నీసా, హిందూపురం రూరల్ యస్ ఐ.జయరాం రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప, సచివాలయం సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్, షాప్ యజమానులు పాల్గొన్నారు.

ప్రతి నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛంద

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ఈరోజు ముదిగుబ్బ మండల కేంద్రం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండలక్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల మనోహర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల మరి ముఖ్యంగా సింగల్ యూస్ ప్లాస్టిక్ వల్ల ప్రజల ఆరోగ్యానికి పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించారు. ప్లాస్టిక్ బయో డీగ్రేడబుల పదార్థాలైన కాగితం, క్లాతు, మరియు వృక్షాల నుంచి వచ్చే పదార్థాలను వినియోగించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ సర్పంచ్ లక్ష్మీదేవి చెంద్రా యుడు,ఎంఈఓ రమణప్ప, పంచాయతీ సెక్రెటరీ మంజులా దేవి, ఏపీఎం హేమలత, బాలికల ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేస్తా

విశాలాంధ్ర-తాడిపత్రి: బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని శనివారం నూతనంగా ఎన్నికైన అనంతపురం జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మైదు కూరు ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013లో భారతీయ జనతా పార్టీలో చేరి మొదటగా తాడిపత్రి మజ్దూర్ మోర్చా పట్టణ అధ్యక్షునిగా, 2015లో భారతీయ జనతా పార్టీ అనంతపురం జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడుగా, 2017లో భారతీయ జనతా పార్టీ తాడిపత్రి పట్టణ అధ్యక్షుడిగా దాదాపుగా 7 సంవత్సరాలు బిజెపి పార్టీకి సేవలందించానన్నారు. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నా మీద నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పజెప్పిన అనంతపూర్ జిల్లా బిజెపి నాయకులకు కృతజ్ఞతలు అన్నారు. నా రాజకీయ గురువులు రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్, ప్రముఖ అడ్వకేట్ పివి. ప్రతాప్ రెడ్డికి, బిజెపి కర్నూల్ జిల్లా ఇంచార్జ్ జంగంరెడ్డి అంకాల్ రెడ్డికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

విజయవంతంగా అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని మరవకొమ్మలో శ్రీ ఋష్య శృంగ మహాముని రంగరాయల విగ్రహాల ప్రాంతంలో శనివారం శింగనమల మండల ప్రజలు రైతులు భక్తులు,జక్కల రామ్ చరణ్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం దాతల సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా రాంచరణ్ యాదవ్ మాట్లాడుతూ శింగనమల క్రాస్‌ను రంగ రాయల సర్కిల్‌గా పేరు మార్పు చేయాలని, శ్రీ ఋష్య శృంగ మహాముని, శ్రీ రంగరాయల విగ్రహాలు ఏర్పాటు కు ప్రజలు ఆదరణ ఉందని తెలిపారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. ఈ కార్యక్రమంలో ,గంగరాజు, శివపురం నారాయణస్వామి ప్రకాష్ నరసింహ,మధు, ముంతా గంగరాజు ,మసూద,వేణు,శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.